శ్లో. సర్వద జనోఽయం వాంఛతి న ముక్తిమ్ ।
దేశకుశలాయ ప్రార్థయతి శక్తిమ్ ॥ 27

శ్లో. గాణపత మేత ద్గీత మతిశుద్ధమ్ ।
ఘాతుభయహారి చ్ఛందసి నిబద్ధమ్ ॥ 28

# 3. ఇంద్రగీతమ్

శ్లో. ధర్తా సుకృతానాం హర్తా దురితానామ్।
భర్తా నభసో మే కర్తాస్తు శుభానామ్॥



వంశస్థులు గనుక వారియందు గప్పబడియున్న వారి ఋషితేజమును తిరుగ వారికిమ్మని యిక్కడి ప్రార్థన.)

27. ఓ సర్వదా! ఈ జనుడు తన ముక్తిని కోరుటలేదు. నిజదేశమునకు కుశలముగూర్చుటకై శక్తిని గోరుచున్నాడు.

(కవియొక్క దేశభక్తిని, నిజదేశస్థులయందు పూర్వ ఋషి సంపద నుద్ధరించవలెనను నా సక్తిని, తనముక్తినిసైతము త్యాగమొనర్చు నుదారతను ఈ శ్లోకము సూచించును.)

28. అతి పరిశుద్ధమైన ఛందస్సుతో నిబద్ధమై, గణపతిసంబంధమై వెడలిన యీ గీతము (సకలారిష్టశత్రువర్గ) భయమును హరింపజేయునదిగా ప్రకాశించుగావుత.

# 3. ఇంద్రగీతము

1. సుకృతములను ధరించువాడు, దురితములను సంహరించువాడు, ఆకాశమును భరించువాడు (అనగా నాకాశమునకు ప్రభువు) అయిన ఇంద్రుడు నాకొఱకు శుభములను గూర్చువాడు- అనగా కర్తయగుగాక.

(పాపకర్మలను జేయువారు యమలోకము, పుణ్యకర్మలను జేయువారు స్వర్గమనెడి యింద్రలోకము బడయుదురని ప్రసిద్ధి కలదు. పాపములవలన క్షీణించకుండ పుణ్యమును గాపాడువాడును ఇంద్రుడే కనుక నతడు సుకృతములను ధరించువాడగు చున్నాడు. పుణ్యములకు జయము గూర్చువాడగుట వలన పాపములను సంహరించుట యందును సమర్థుడని స్పష్టమగును అట్టి యింద్రుడాకాశమునకు ప్రభువై,

శ్లో. ఖ్యాతామిత వీర్యో ధూతాఖిల వైరీ।
నేతా విబుధానాం త్రాతా భవతాన్మే॥ 2

శ్లో. విక్రమ్య విధున్వ న్వక్రాం త్సమరేషు।
చక్రాయుధ మిత్రః శక్రః శరణం నః॥ 3

శ్లో. శక్రః శుభవిత్తాం లక్ష్మీ మనియత్తామ్।
ఆనందిత చిత్తాం మహ్యాం భువి ధత్తామ్॥ 4



యాకాశవస్తువుచే నిర్మితమైన స్వర్గమధ్యపాతాళములు మూడింటిని శాసించుచున్నాడని గ్రహించవలెను. ఆకాశమునకు భర్తయనినప్పుడా కాశమును శరీరమువలె భరించువాడనియు భావమున్నందున "ఆకాశ శరీరం బ్రహ్మ" యను శ్రుతివాక్యము ననుసరించి యింద్రుడే నిర్గుణ పరమాత్మయొక్క సోపాధిక సగుణబ్రహ్మ స్వరూపుడని యవగత మగును.)

2, అమితబలమునకు ప్రసిద్ధిజెందినవాడు, సర్వశత్రుగణము లను నాశనము జేయగలవాడు, దేవతలకు నాయకుడు అగు నింద్రుడు నాకు రక్షకుడగుగాక.

3. యుద్ధమందు విక్రమించి, వక్రగతి కలవారిని ఖండించు వాడు, చక్రాయుధుడైన విష్ణువును మిత్రుడుగా గలవాడు అగు శక్రుడు (ఇంద్రుడు) మాకు శరణమగుగాక.

(సూర్యాధిష్ఠానదైవమును విష్ణువందురు. చక్రమువలెనుండు సూర్యబింబమే యతని చక్రాయుధము. ఇతడాకాశమందవ్యక్తమై యుండు తేజస్సును వ్యక్తపరచి సర్వగోళములకిచ్చుచు, విశ్వపాలన మందు విశ్వాధ్యక్షుడైన యింద్రునకు తోడ్పడుచున్నాడు కావున నితనికి మిత్రనామము వచ్చినట్లు కవి ధ్వనింపజేసి చమత్కరించెను. యువరాజువంటివాడై యుపేంద్రుడనియు నితడు పిలువబడును.)

4. అమితానందమునిచ్చు శుభవిత్తమనెడి చిత్తము గల చంచల లక్ష్మిని నాకొఱకీ భూమియందు శక్రుడు ధరించుగాక.

(అనగా భూలోకజనుల కష్టముల నింద్రుడు తొలగించి, వారి చిత్తముల నానందమొనర్చుగాక యని భావము.)

శ్లో. నాకం త్వమరక్షః పాకం యుధి జిత్వా।
వృత్రంచ విధూయామిత్రం పవిపాణే॥ 5

శ్లో. ఏతాని వికుర్వ న్భూతాని స పాకః।
శుభ్రే విఫలోఽభూ దభ్రే తవ జిష్ణో॥ 6

శ్లో. పాకః ప్రభురేవ ప్రాణాంశ్చ వికర్తుమ్।
యద్యంబర నాథ త్వం నప్రతికర్తుమ్॥ 7



5. ఓ వజ్రిపాణీ ! నీవు యుద్ధమందు పాకుడను రాక్షసుని జయించి, యమిత్రుడైన (శత్రువైన) వృత్రాసురుని గూడ ఖండించి స్వర్గమును రక్షించితివి.

(ఆకాశము శుద్ధమనియు, రజోమయమనియు రెండువిధములు. రెండవది గోళాకృతులకు వికృతిరూపమగు విశ్వమునకు కారణము కాగా, దాని కాధారమైయుండు శుద్ధాకాశమెట్టి వికారములులేని సుఖమునిచ్చునదియై నాకము (న + అకము = దుఃఖములేనిది) లేదా స్వర్గమనబడుచున్నది. అవ్యక్త తేజస్సులకు నిలయమైన యీశుద్ధాకాశమునుండి సూర్యుని ద్వారా తేజస్సు వ్యక్తమగుచు భూమి మొదలగు గ్రహరాశులకు కాంతిని, ప్రాణప్రదమైన వేడిమిని గూడ ప్రసాదించుచున్నది. మఱియు, నీవేడిమిచే జడత్వమునుండి వస్తువులను సూక్ష్మస్థితికి సూర్యుడు పాకము గావించుచు, దేవకార్యమును సల్పుచున్నాడు. మిత్రుని యీకార్యమున కవరోధము గల్పించు మేఘుడమిత్రుడగును గావున నితడు రాక్షసనామములచే పూర్వుల భాషయందు బిలువబడెను. ఆకాశమందు నిహితమైయున్న శక్తియాకాశమందు వాయువు, తేజము అను రెండు శాఖలుగా వ్యాపించి, తేజస్సుద్వారా ఆత్మచైతన్యమును ప్రసరింపజేయుచున్నది.)

6. ఓయింద్రా ! ఈవిధముగా భూతములను వికారపఱచు పాకాసురుడు నీయొక్క నిర్మలమైన స్వర్గము విషయములో విఫలుడయ్యెను.

7. ఓ యాకాశప్రభూ ! నీవు ప్రతిక్రియ సల్పువాడవు కానిచో పాకుడు ప్రాణములను సైతము ధ్వంసమొనర్చుటకు సమర్థుడైయుండును.

(ప్రాణములని నప్పుడు శ్రేష్ఠప్రాణముయొక్క అంశల కన్న

యించినచో పాకుడు వికారపఱచినవి వానియొక్క క్రియావిభూతు లగును. ఈ విభూతులే తేజోఽబన్నములనెడి ప్రాణతరంగములై ప్రవృద్ధ నివృద్ధగతులచే భూతత్రయముగా వ్యాపించి స్థూలసూక్ష్మ పరిణామములను జెందుచున్నవి. వీని నివృద్ధగతిని నిరోధించు పాకుడు పరిణామపాకము నరికట్టినవాడగును. వానిగతినట్లు నిరోధించుటవలన మూలప్రాణమునకు గూడ భంగము సంభవించవచ్చును. కాని యట్టి విపత్తు రానీయక మూలప్రాణలోకము (ఇదియే స్వర్గము) నింద్రుడు రక్షించెనని భావము.

ఈ రెండుశాఖలు తిరుగ కలసినచోట వృత్తిరూపము పుట్టును. వీని కలయిక మొదట "అప్" అనెడి చిత్తమాణుభూత మందు కాగా, దాని యందాత్మ చైతన్యము నిచ్చు సూర్యుడవ్యక్తదైవమునకు వివర్తరూపుడగుచున్నాడు. పిదప, వాయు తేజములు [illegible]ాలములై వ్యాపించినప్పుడవి కలసినచోట మేఘము బుట్టి, సూర్యుడిచ్చు "అహమ్మహ"మ్మను చైతన్యమును బొంది, తానే వాయుతేజములకు కర్తనని నహంకరించుటయే రాక్షసలక్షణము - అనగా దేవేంద్రుని యం[illegible]మిత్రలక్షణము. అహంవృత్తి రూపుడై వృత్రాసురుడైన మేఘుడే వీటియొక్క ఫలభూతమును తనదిగా నరికట్టి పాకాసురుడగుచున్నాడు. ఈయసుర లక్షణములను రెండింటిని విద్యుత్తనెడి తన శక్తిచే నింద్రుడు సంహరించి మేఘగర్భమునుండి ఫలభూతము ననుగ్రహించుచున్నాడు. ఈవిధముగా సుకృతఫలములను రక్షించినవాడై స్వర్గరక్షకుడగుచున్నట్లెఱుగవలెను. విద్యుత్తను శక్తికి "వజ్రవైరోచనీయా" అను పేరుకలదు. అలంకారభాషాప్రియులు దీనినే వజ్రాయుధమనియు, దీనిని ధరించు నింద్రుని వజ్రపాణియనియు పిలచిరి.)

శ్లో. నత్వం యదిరోద్ధా వృత్రః పరిభూయ।
ప్రజ్ఞామయి విశ్వం దద్యాత్తిమిరాయ॥

శ్లో. ప్రజ్ఞాముషసంతాం జ్ఞంచాజిత సూర్యమ్।
యద్రక్షసి వృత్రాత్తత్తే సురకార్యమ్॥

శ్లో. సమ్మోహనశక్తి ర్వృత్రస్యతు నిద్రా।
సంబోధనశక్తి ర్విద్యుత్తవ భద్రా॥

శ్లో. నాదాంతవిభాస్యం వేదాంతరహస్యమ్।
మోదాంతర యోధం భేదాంతక మీడే॥

శ్లో. ఖేవాయు మనన్తం రుద్రం నినదన్తమ్।
భాన్తం మఘవన్తం వన్దే భగవన్తమ్॥

శ్లో. తారం మదనారిం ప్రాణం పవమానమ్।
దేవం మఘవానం ధ్యాయామ్యతిమానమ్॥



8. ఓయీ ఇంద్రా! నీవు నిరోధించనియెడల వృత్రాసురుడు బుద్ధి తేజమును తిరస్కరించినవాడై (అనగా నడ్డుబెట్టిన వాడై) విశ్వమును తిమిరమున ముంచి యుండును.

9, ఓ యజితా! బుద్ధియనెడి యుషస్సును, జ్ఞానమనెడి సూర్యుని గూడ నీవెట్లు వృత్రాసురుని వలన రక్షించుచుంటివో, అట్లే నీయొక్క సురరక్షణ కార్యమగుచున్నది.

10. నీ సమ్మోహనశక్తి (అనగా విద్యుత్తుయొక్క లలితమైనను జూడశక్యముగాని తేజశ్శాఖయగు మెఱుపు) వృత్రాసురునకు నిద్రి (మూర్ఛ) గూర్చిన నీయొక్క విద్యుచ్ఛాఖ. నీ సంబోధనశక్తి (అనగా పోరాటమునకు శత్రువును బిలుచు కేక - ఇది విద్యుత్తుయొక్క శబ్దశాఖ) నీయొక్క మంగళప్రదమైన విద్యుచ్ఛాఖ. (శబ్దము మంగళప్రదము, తేజస్సు భరింపరానిదై మృత్యుదాయకము అని భావము.)

11. నాదముయొక్క అంతముచే బ్రకాశించువాడవు, ఆనందముయొక్క అంతరమున నుండు యోధుడవు, భేదమును నశింపజేయువాడవు అగు వేదాంత రహస్యమైన నిన్ను నేను గొలుతును.

12. ఆకాశమం దనంతవ్యాపకుడై వాయు (అనగా శ్రేష్ఠప్రాణ)రూపుడగుచు, నవ్యక్తనాదముచే రుద్రరూపుడగుచు బ్రకాశించు భగవంతుడైన యింద్రునకు నేను నమస్కరింతును.

13. (ప్రణవమను నాదముచే) తరింపజేయువాడు, మన్మథవైరియైనవాడు (అనగా కామ్యములను నశింపజేయువాడు), ప్రాణరూపుడు, పవమానుడు, కొలతజేయ నలవిగానివాడునగు నింద్రుని నేను ధ్యానించుచున్నాను.

(పవమానుడనగా వాయురూపుడని సాధారణముగా జెప్పుదురు.

శ్లో. వీర్యే సకలం త్వ ద్దేవేశ్వర నూనమ్। 14
దేవాసురమర్త్యై ర్వ్యక్తం జగదూనమ్॥

శ్లో. నిర్జిత్య సమస్తా న్భావానపి జిష్ణో। 15
సమ్రాడ్భువనానా మాసీః ప్రభవిష్ణో॥

శ్లో. నాభేత్స్య ఇమం చే ద్వృత్రం దివి వీరమ్। 16
నా మోక్ష్యదఘారే మేఘో భువి నీరమ్॥

శ్లో. గోపాయసి విశ్వం శశ్వద్బహురీతీః। 17
స్వర్నాథ విధున్వ న్వృత్రస్య విభూతీః॥

శ్లో. చత్వారి వపూంపి ప్రాహుర్మునయస్తే। 18
యేషాం జగదేత ద్దేవాధిప హస్తే॥



కాని, వేదమంచానందరసము ద్రవించు సోమపిండము పవమాన మనబడెను. అనగా మహోంశ సోమాంశలలో రెండవది.)

14. ఓ దేవేశ్వరా! దేవ, దానవ, మానవులతో గూడిన సకల జగత్తు నీయొక్క పరాక్రమమునకు సాటిగాకపోవుట నిజము.

15. ఓ జిష్ణుడా! సృష్టికారకుడా! సమస్త భావములను జయించి నీవు భువనములకు చక్రవర్తివైతివి.

(భూములను జయించినవారీలోకములో చక్రవర్తులు కాగా, మనోభూములను జయించి యతిక్రమించిన ఇంద్రుడన్ని భువనములకు చక్రవర్తియగుటలో వింతలేదు. అనగా భువనసృష్టికి కారణమగు సకల సంకల్పముల క్రిందుడధిష్ఠానదైవమై విశ్వాధ్యక్షుడయ్యెనని భావము.)

16. పాపనాశకుడవైన ఓయింద్రా! ఆకాశమందు వీరుడై యుండిన వృత్రాసురుని నీవు చంపని యెడల మేఘుడీ భూమియందు జలమును విడచియుండడు.

17. ఓ స్వర్లోకనాథా! బహువిధములైయున్న వృత్రాసురునియొక్క యైశ్వర్యములను నీవెల్లప్పుడును నాశనమొనర్చుచు విశ్వమును రక్షించుచుంటివి.

18. ఓదేవాధిపా! మునులు నీశరీరములు నాల్గని వచించిరి. ఆశరీరములనుండి యీవిశ్వము జనించి నీహస్తమందున్నదో (ఆశరీరములు నాల్గని పైవాక్యముతో నన్వయము. తేజోఽబన్నములనెడి త్రివిధాణువులతో గూడిన ఆకాశములు మూడు. వాని కావల పరాకాశమై యున్నది కలిపి నాల్గుగా నెంచుకొనవలెను.)

శ్లో. రూపాణి విభో తే భూయాంసి తతాని।
దిఙ్మాత్ర తయాద్యై శ్చత్వార్యుదితాని॥ 19

శ్లో. సర్వస్యచ కర్తా సర్వస్యచ ధర్తా।
ప్రాణః పురుహూతః కోనామ సగీతః॥ 20

శ్లో. సూత్రం విదురేకే సుశ్లోక మనన్తమ్।
కేచిద్విధిమాహుః కంతం భగవన్తమ్॥ 21

శ్లో. విశ్వస్య నిదానం విశ్వాతిగ మానమ్।
ఏతం విదురన్యే వాయుం పవమానమ్॥ 22

శ్లో. సర్వస్య చ నేత్రీ సర్వైరపి మాన్యా।
గీర్వాణపతే తే కాలస్తను రన్యా॥ 23

శ్లో. రుద్రం విదురేకే నేతర్బహు లీలమ్।
ప్రాహుర్యమ మన్యే కాయం తవకాలమ్॥ 24



19. ఓవిభో ! నీయొక్క పెక్కురూపములు వ్యాపించి యున్నను సంగ్రహరూపముగ నాల్గుమాత్రమే పురాతనమునులచే చెప్పబడెను.

20. సర్వసృష్టికి కర్త, సర్వమును ధరించువాడు, ప్రాణస్వరూపుడు (సర్వమును బోషించువాడు), పురుహూతుడు అని యెవడు గానము చేయబడునో వాడనిర్వాచ్యుడు. (చతుర్విధములగు నీవ్యాపారము లాకాశమందూహింపబడి, యాకాశమును చతుర్విధములుగా భావించుటయు, దాని నధిష్ఠించిన దైవమును నాల్గువిధములుగా బిలచినను, అతడొక్కడే యనియు, నామరూపములచే నిర్దేశింపనలవిగాని వాడనియు తాత్పర్యము.)

21. కొందఱనంతుడు, మంగళప్రదుడునగు ఆదైవమును సూత్రాత్మ యని తెలియుచున్నారు. సుఖ (ఆనంద) స్వరూపుడైన అతనిని బ్రహ్మయని కొందఱు పిలుచుచున్నారు. (రెండుస్వరూపము లిక్కడ పేర్కొనబడెను.)

22. విశ్వమునకు మూలమై, విశ్వము నతిక్రమించియున్న యాతనిని కొందఱు వాయు (ప్రాణ) రూపుడనియు, పవమానుడనియు తెలియుచున్నారు. (ఇది మూడవస్వరూపము.)

23 ఓ దేవనాయకా ! సమస్తమునకు నాయకత్వమువహించి, సర్వగణములకు గూడ పూజ్యమానమైన నీ యితర శరీరమే కాలమగుచున్నది. (ఇది నాల్గవది.)

24. ఓ నాయకుడా ! కొందఱు నీయొక్క శరీరమైన కాలమును బహుళ విలాసములు గల రుద్రుడని తెలియుచున్నారు; ఆ నీ కాలశరీరమునే యితరులు యముడనుచున్నారు.

శ్లో. కాలో౽య మనాదిః సూర్యాదపి పూర్వః। 25
భాక్తో జనిహాద స్తస్యాజర సర్వః॥

శ్లో. సద్వ్యాపక శక్తిం ప్రాణం కథయన్తి। 26
వ్యక్తేతర శబ్దం కాలం గణయన్తి॥

శ్లో. వ్యక్తేతర శబ్దా న్నైవ ప్రణవో౽న్యః। 27
తస్యేంద్ర తవాంకే విశ్రామ్యతి ధన్యః॥

శ్లో. సచ్ఛక్తి రభాణి ప్రాణః పరమస్య। 28
చిచ్ఛక్తి రగాది ప్రాజ్ఞైః ప్రణవో౽స్య॥

శ్లో. సర్వత్ర విసారి జ్యోతి స్తటిదాఖ్యమ్। 29
దేవేంద్ర శరీరం గీతం తవ ముఖ్యమ్॥

శ్లో. ప్రాణం ప్రణవంచ జ్యోతిశ్చ విసారి। 30
దైవం నయదేకం వందే భవధారి॥

శ్లో. ఏకః స తిసౄణా మస్థూల తనూనామ్। 31
రాజత్యభిమానీ రాజా భువనానామ్॥



25. ఓ యజరా! అనాదియైన ఆకాలము సూర్యునికంటెను పూర్వమున్నది. (అనగా సూర్యునివలన కాలము పుట్టుచున్నదనుమాట సరికాదని భావము.) ఆకాలమునకు పుట్టుక గలదను వాదమంతయు దానిని విభజించుట కగుచున్నది.

26. సత్తును వ్యాపింపజేయు శక్తిని ప్రాణమనుచున్నారు. అవ్యక్త శబ్దమునే కాలముగా పరిగణించిరి.

27. ఓయింద్రా! అవ్యక్త శబ్దముకంటె ప్రణవ మన్యము గాదు. అట్టి ప్రణవరూపమగు నీయంకమందు విశ్రమించువాడు ధన్యుడు.

28. ప్రాజ్ఞులచే సద్వస్తువుయొక్క శక్తి పరమ పురుషుని ప్రాణమనియు. చిచ్ఛక్తి యతని ప్రణవమనియు చెప్పబడెను.

29. ఓ దేవేంద్రా! సర్వత్ర వ్యాపించిన తటిత్తను పేరుగల జ్యోతి నీయొక్క ముఖ్యశరీరమని గానము చేయబడుచున్నది.

30. ప్రాణమును, ప్రణవమును, వ్యాపకజ్యోతియైన తటిత్తును గలిగించు దైవము, జీవులను ధరించు దైవము నొక్కరే యగుదురు. అట్టి దైవమునకు నేను నమస్కరింతును.

31. పైని చెప్పబడిన మూడు సూక్ష్మశరీరములయందభిమానియు, భువనములకు రాజును నొక్కడే. అతడే ప్రకాశించు చున్నాడు.

శ్లో. దృశ్యస్య పరస్తా ద్బ్రహ్మగుణ మస్తి।
ఇంద్రాభిధయా తత్ దృశ్యేత్ర చకాస్తి॥ 32

శ్లో. బంధుర్భువనానాం సూర్యస్తత కీర్తిః।
రాజన్నమరాణాం తుర్యా తవమూర్తిః॥ 33

శ్లో. దేవప్రతిబింబీ భూయప్రతి సూర్యమ్।
విశ్వస్య మహేంద్ర త్వం పశ్యసి కార్యమ్॥ 34

శ్లో. నో కేవల మర్కే పిండేషుచ తాతః।
అన్తః ప్రతిబింబీ భూతః పురుహూతః॥ 35

శ్లో. పిండే ప్రతిబింబీ భూతం పురుహూతమ్।
వైశ్వానరమాహు ర్లోకత్రయ తాతమ్॥ 36

శ్లో. నాన్యాని కిల త్వ ద్రూపాణ్యఖిలాని।
మాయి న్వి భవంతే కిం వా కథయామి॥ 37

శ్లో. పాహిత్రిదశానా మీశానా కృశాన్నః।
భూయాత్తవ దేవ స్తోతా బహుళాన్నః॥ 38



32. దృశ్యమునకు వెనుక (అనగా దృశ్యమానమగు సగుణ విశ్వమునకు వెనుక) నిర్గుణబ్రహ్మ కలదు. అతడే యింద్రుడను పేరుతో నీదృశ్యప్రపంచమందు (అభిమానియై) ప్రకాశించుచున్నవాడు.

(భువనముల కావలనున్న నిర్గుణపరమాత్మయే త్రిభువనములకు రాజైన ఇంద్రుడై భువనాంతరాత్మ యయ్యెను.)

33. ఓ యింద్రా! భువనబాంధవుడను కీర్తిచే వ్యాపించిన సూర్యుడు నీ నాలవమూర్తి.

34. ఓ మహేంద్రా! సూర్యునియందు నీవే ప్రతిబింబించి విశాలమైన విశ్వకార్యమును జూచుచుంటివి.

35. కేవల సూర్యులయందేగాక శరీరధారులయొక్క యాంతర్యమందును నీవు ప్రతిబింబించి, తండ్రివై, పురుహూతుడవగుచుంటివి.

36. శరీరధారులందు బ్రతిబింబించి పురుహూతుడైన లోకత్రయ జనకుడే వైశ్వానరుడని చెప్పబడుచున్నాడు.

37. ఓ మాయాత్మకా! అఖిలవస్తువులు నీరూపములేకాని యన్యములుకావుగదా! నివైభవమును నేను దేనితోసరిపోల్చి వర్ణింతును? (సరిపోల్చుటకతని కన్యములేదు.)

38. ఓ ప్రభూ! కృశించిన మమ్ములను రక్షింపుము. ఓదేవా! నిన్నుస్తుతించినవాడు బహుళాన్నము గలవాడగును.

(ఈగీతమునకిది ఫలమని కవి సూచించుచుండెను.)

శ్లో. సర్వం భవతాహం పక్షేణ జయాని। 39
ఈశో భువిలోకే నాకేశ భవాని॥

శ్లో. ఆవిశ్య విభోమాం కర్తుం భువికార్యమ్। 40
సంప్రేషయ కించి ద్దివ్యం తవ వీర్యమ్॥

శ్లో. ధాతా భువనానాం నేతా త్రిదశానామ్। 41
ఆవిశ్య విభుర్మా మాభాతు సుకర్మా॥

శ్లో. ఇంద్రం ప్రభజన్తా మేతా స్తనుమధ్యాః। 42
నాథం గుణవత్యో యద్వత్తనుమధ్యాః॥

## 4. వాయు గీతమ్

శ్లో. దిష్ట్యా తృప్తితో౽హం మందే నరబృందే ।
త్రాణాయ సమీరం తం సంప్రతి వందే ॥



39. ఓనాకపతీ ! నీ సహాయమున్నచో నేను సర్వమును జయింతును, భూలోకమునకు నేను ప్రభువునగుదును.

40. ఓ విభో ! నీవు నాయందావేశించి భూలోక కార్యము జేయుటకు నాకు నీదివ్య వీర్యమును (బలమును) కొంచెమైనను ప్రాప్తింపజేయుము.

41. భువన నిర్మాతయు, దేవతానాయకుడు, సత్కర్మను పాలించు విభుడు (నగు నింద్రుడు) నన్నావేశించి ప్రకాశించుగాక.

42. గుణవంతులైన స్త్రీలు తమ భర్తలను సేవించునట్లి తనుమధ్యావృత్తము లింద్రుని భజించుగాక.

## 4. వాయు గీతము

1. మందబుద్ధులైన నరులసమూహమందు పడిపోయిన నేనా వాయుదైవమునే యిప్పుడు రక్షణార్థము ప్రార్థించి నమస్కరించు చున్నాను.

(వాయువనగా శ్రేష్ఠప్రాణము. ఆత్మకిది యుపాధియైనను, ఆత్మ యొక్క చైతన్యాభి మానవశమున నహంకరించి జీవస్థితినిబొంది, యితర క్రియావాసనలయందు మమకారమువలన కర్మగతికి బద్ధమై, యూర్ధ్వమునుండి యీలోకమునకు పతనమగుచుండును. అట్టి బద్ధ[illegible] బొందిన ప్రాణమును శాసించునది శుద్ధమై సమిష్టియందీశ్వర